పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

నర్సంపేటరూరల్, నవంబర్ 15: నర్సింగాపురంలో అక్రమంగా నిల్వ చేసిన పొగాకు ఉత్పత్తులను శుక్రవారం సాయంత్రం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన గర్నెపల్లి రాజు నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో నర్సంపేట ఎస్సైలు రవికుమార్, అరుణ్‌కుమార్ సిబ్బందితో కలిసి కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించారు. రూ. 4,735 విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని, రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బంగారు గొలుసు అపహరణ

ఖిలావరంగల్, నవంబర్ 15: బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన శుక్రవారం రంగశాయిపేటలో ఆలస్యంగా వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ సీఐ జే వెంకరత్నం కథనం ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన అబ్బరబోయిన వరలక్ష్మి(60) భర్త మరణించడంతో ఐదేళ్ల నుంచి ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఈ నెల 14న రాత్రి తన మెడలోని మూడున్నర తులాల బంగారు గొలుసును బ్యాగ్‌లో పెట్టి నిద్రకు ఉపక్రమించింది. మరుసటి రోజు ఉదయం చూసేసరికి గొలుసు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అన్నపై తమ్ముడి దాడి

నర్సంపేటరూరల్, నవంబర్ 15: అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటన చంద్రయ్యపల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బరిగెల జయపాల్ మద్యానికి బానిసయ్యాడు. గురువారం సాయంత్రం అతిగా మద్యం తాగి తల్లిదండ్రులను కొట్టేందుకు వెళ్లాడు. అక్కడే ఉన్న అన్న దశరథం అడ్డుకోబోయాడు. క్షణికావేశంతో జయపాల్ గొడ్డలితో దశరథం మెడను నరికాడు. తీవ్రంగా గాయపడిన దశరథాన్ని కుటుంబ సభ్యులు వరంగల్‌కు తరలించారు. తండ్రి రాంచంద్రు ఫిర్యాదు మేరకు జయపాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

దుబ్బతండాలో పత్తి బస్తాల చోరీ

చెన్నారావుపేట, నవంబర్ 15: మండలంలోని అమీనాబాద్ దుబ్బతండాలో దొంగలు పత్తి బస్తాలను ఎత్తుకెళ్లారు. తండాకు చెందిన గుగులోత్ వీరు ఇటీవల తన చేనులో ఏరిన పది క్వింటాళ్ల పత్తిని బస్తాల్లో నిల్వ చేసి ఇంటి వద్ద ఉంచాడు. అతడు నెక్కొండలో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటికి వెళ్లి చూడగా అందులోని నాలుగు బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై లక్ష్మణమూర్తి తెలిపారు.

'మహిళలు చైతన్యం కలిగి ఉండాలి'

మట్టెవాడ, నవంబర్ 15: మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళలు చైతన్యం కలిగి ఉండాలని సఖీ సెంటర్ కేస్ వర్కర్లు తిరుమల, స్వప్న సూచించారు. రామన్నపేటలో శుక్రవారం మహిళలకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నప్పుడు 181 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేస్తే సహకారం అందిస్తారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వరంగల్‌చౌరస్తా: గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో హిందూ ధార్మిక చిహ్నాల ఆకృతిలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు

నెక్కొండ: రామలింగేశ్వరాలయంలో శివనామస్మరణలో భక్తులు

చెన్నారావుపేట: ప్రత్యేక అలంకరణలో సిద్ధేశ్వరస్వామి

ఆలయాలకు కార్తిక శోభ

- జిల్లాలో వైభవంగా వేడుకలు
- దేవాలయాలకు పోటెత్తిన భక్తులు
- వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వాతావరణం

రాయపర్తి: సన్నూరు ఆలయంలో సామూహిక పూజల్లో పాల్గొన్న భక్తులు

ఖానాపురం సీతారామచంద్రస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

కాశీబుగ్గ: లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లాలోని ఆలయాలకు కార్తిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా వైభవంగా వేడుకలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వరంగల్ గిర్మాజీపేట గోవింద రాజస్వామి ఆలయంలో అనువంశీయ అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో కాలభైరవస్వామి ఉపాలయంలో హిందూ ధార్మిక చిహ్నాల ఆకృతిలో అనంతకోటి కార్తీక దీపోత్సవం, జ్వాలా తోరణ పూజ నిర్వహించారు. మహిళలు ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించారు. అలాగే, రాయపర్తిలోని రుద్రకోటేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామి, ఉమామహేశ్వరస్వామి, స్వయంవ్యక్త వేంకటేశ్వరస్వామి(సన్నూరు), తిర్మలాయపల్లిలోని లక్ష్మీ నరసింహస్వామి, కొండాపురంలోని రుక్మిణీ సత్యభామ సమేత చెన్నకేశవస్వామి ఆలయాలకు భక్తులు వేకువజాము నుంచే బారులు తీరారు. చెన్నారావుపేటలోని సిద్ధేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు గ్రామ శివారులోని పాకాల వాగులో నదీ తల్లకి పూజలు చేసి నీటిలో దీపాలను వదిలారు. కోనాపురంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి శివుడికి పంచామృతాలతో అభిషేకం చేశారు. రంగశాయిపేటలోని మంకీ ఫుడ్ కోర్టులో మహిళలు ఉసిరిచెట్టుకు పూజలు చేశారు. కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపల్ల రవి పాల్గొన్నారు. నల్లబెల్లి మండలవ్యాప్తంగా కార్తిక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని దైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖానాపురం మండలంలోని ఖానాపురం సీతారామచంద్రస్వామి, బుధరావుపేట వేంకటేశ్వరస్వామి, ధర్మారావుపేట శివరామాలయం, రంగాపురం, అశోక్‌నగర్ కోదండరామాలయం, కొత్తూరు దుర్గామల్లేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరిచెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. వర్ధన్నపేట శివారు ఆకేరువాగు ఒడ్డున సుప్రసిద్ధ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మహిళలు ధ్వజస్తంభం, గర్భాలయంలో దీపాలు వెలిగించారు. రాజేశ్వరస్వామి ఆలయంతోపాటు ఇల్లంద రామలింగేశ్వర, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల ప్రాంగణంలో అఖండ దీపారాధన చేశారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట పెద్దచెరువు కట్టపై ఉన్న శివాలయం, సర్వాపురంలోని నాగమయ్య ఆలయానికి భక్తులు పోటెత్తారు. గురిజాల రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించారు. గీసుగొండ మండలం విశ్వనాథపురం, ఎలుకుర్తి, గీసుగొండలోని ఆలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుగ్గొండి మండలం నాచినపల్లి రామలయం, కేశవపురంలోని వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాశీబుగ్గలోని కనకదుర్గమాత ఆలయంతోపాటు శ్రీరంగనాథస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని ఆకారపువారి గుడిలో ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో జ్వాలాతోరణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు.

కనులపండువగా లక్ష దీపోత్సవం

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని కాశీబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు, పూజలు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం, రోడ్లు కిక్కిరిసిపోయాయి. మేయర్ గుండు సుధారాణి కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. కాగా, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరించాడని భక్తులు ఆరోపించారు.

గిర్మాజీపేట: జ్వాలాతోరణం కింద నుంచి వెళ్తున్న భక్తులు

నల్లబెల్లిలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నర్సంపేట రూరల్: గురిజాల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కాశీబుగ్గ: కనకదుర్గామాత ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

'రైతుల భూములను లాక్కోవద్దు'

మాట్లాడుతున్న కుమార్

పర్వతగిరి, నవంబర్ 15: రైతులపై నిర్బంధం ప్రయోగించి భూములను లాక్కోవాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన వడ్లకొండలో మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం రైతులపై నిర్బంధం ప్రయోగించి భూములను బలవంతంగా లాక్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దురాలోచనలను తక్షణమే విరమించుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని రేవంత్‌రెడ్డి సర్కార్‌కు హితవు పలికారు.

పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

కాశీబుగ్గ, నవంబర్ 15: వరంగల్ 19వ డివిజన్ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో 29వ తేదీ నుంచి అయ్యప్ప మాలాధారణ చేపట్టిన స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 41 రోజులపాటు భిక్ష ఉంటుందనారు. నిత్యాన్నప్రసాదం పంపిణీ ఖర్చు రోజుకు రూ. 4016గా నిర్ణయించారు. గురుస్వామి అల్లం నందకుమార్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 11 క్వింటాళ్ల బియ్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెలిశాల ఆనంద్‌కుమార్, కూచన ఏకాంబ్రం, దాసరి రాజేశ్, సదానందం, వెంకటనారాయణ, శ్రీధర్, రవి, కుడికాల కిషన్, కుసుమ రాజేందర్, సుధాకర్, కర్రు ఓంప్రకాశ్, మల్లేశం, అజయ్, రవీందర్, నరసింహ, అర్చకులు శ్రీకాంత్, మధు పాల్గొన్నారు.

హిందూధర్మ పరిరక్షణకే యాత్ర : అఘోరీ

కాలభైరవ ఆలయంలో పూజలు చేస్తున్న అఘోరీ

వర్ధన్నపేట/కరీమాబాద్, నవంబర్ 15: సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసమే యాత్ర చేపట్టానని అఘోరీ అన్నారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చర్చనీయాంశమైన అఘోరీ శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లందలోని కాలభైరవ ఆలయాన్ని సందర్శించి పూజలు చేసింది. అనంతరం వర్ధన్నపేట నుంచి వరంగల్ భద్రకాళీ ఆలయానికి బయల్దేరిన అఘోరీ మామునూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్మశాన వాటికలోకి వెళ్లింది. సమాచారం తెలుసుకున్న ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పోలీసులు ఆరా తీయగా సేదతీరేందుకు వచ్చానని అఘోరీ తెలిపింది. అనంతరం అఘోరీ భద్రకాళీ ఆలయానికి కాలినడకన వెళ్లడంతో ఆమె వెంట ప్రజలు నడువగా ట్రాఫిక్ జామ్ అయింది.

పద్మశాలీలు వనభోజనాలకు తరలిరావాలి

గిర్మాజీపేట, నవంబర్ 15: కార్తీకమాసం సందర్భంగా ఈ నెల 24న ఖిలావరంగల్ వాకర్స్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వనభోజనాలకు పట్టణ పద్మశాలీ సంఘం సభ్యులందరూ తరలిరావాలని సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. వనభోజనాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.

గురు గ్రంథాన్ని ఊరేగిస్తున్న సిక్కులు

ఘనంగా గురు నానక్ జయంతి

పోచమ్మమైదాన్, నవంబర్ 15: సిక్కుల మత గురువు గురునానక్ 555వ జయంతిని వరంగల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిక్కుల సంప్రదాయం ప్రకారం గురు గ్రంథాన్ని (ఆది గ్రంథం) ఊరేగించారు. ఈ సందర్భంగా సిక్కుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం దేశాయిపేట రోడ్డులోని కేఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొని మతపెద్దలతో కలిసి పూజలు చేశారు. ఓసిటీలో గురుద్వార్‌కు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కుమారస్వామి, సురేశ్ కుమార్‌జోషి, సురేశ్, కావటి కవిత, కమిటీ సభ్యులు అమర్‌జిత్ సింగ్, వరీందర్‌సింగ్, దర్బీర్‌సింగ్, మంజీత్‌సింగ్ పాల్గొన్నారు.

సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప ఆలయంలో పూజలు

నర్సంపేట, నవంబర్ 15: నర్సంపేటలోని అయ్యప్ప ఆలయంలో భక్తులు శుక్రవారం ఘనంగా పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. అనంతరం కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప శరణుఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, అధ్యక్షుడు సైప సురేశ్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, చకిలం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రసన్నలక్ష్మి ఆలయానికి విరాళాలు

పోచమ్మమైదాన్, నవంబర్ 15: వరంగల్ దేశాయిపేటలోని షిరిడీ సాయిబాబా ఆలయ ఆవరణలోని శ్రీప్రసన్నలక్ష్మి ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందించారు. అమ్మవారి గర్భాలయం ఎదుట రేకుల షెడ్ ఏర్పాటుకు చాతరాజు వినోద్‌కుమార్, ప్రియాంక, స్వాన్విక, సూర్యాన్ష్ కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించారు. అలాగే, గర్భాలయానికి అవసరమైన ఐరన్ డోర్స్ ఏర్పాటుకు ఓరుగంటి రవికుమార్, లలిత కుటుంబ సభ్యులు సహకరించారు. ఇదే క్రమంలో అమ్మవారి మకర తోరణానికి ప్రతాపగిరి భాస్కర్, స్వప్న కుటుంబ సభ్యులు విరాళం అందించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు దాతలను ఘనంగా సన్మానించారు.

'ధాన్యాన్ని కొనుగోలు చేయాలి'

ఖిలావరంగల్, నవంబర్ 15: జిల్లాలోని పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి పది రోజులు కావొస్తున్నా రైతుల నుంచి ధ్యానం కొనుగోలు చేయడం లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు ఓ ప్రకటనలో ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం ఆరబోసి 20 రోజులు దాటిందని పేర్కొన్నారు. తేమ పేరుతో మిల్లర్లు కొనడం లేదని, ఫలితంగా రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డు రకం వడ్లకు కూడా రూ. 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నర్సంపేటరూరల్, నవంబర్ 15: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన లక్నేపల్లి శివారులో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు గొడిశాల జగన్ తాటిచెట్టు ఎక్కేందుకు బైక్‌పై తాటి వనానికి బయల్దేరాడు. లక్నేపల్లి శివారులో నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారిపై బైక్‌ను కారు ఢీకొట్టింది. దీంతో జగన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

భాస్కర్‌కు నియామక పత్రం అందజేస్తున్న నర్సయ్య

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్‌గా భాస్కర్

పర్వతగిరి, నవంబర్ 15: మండలంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన జంగిలి భాస్కర్‌ను తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్‌గా శుక్రవారం నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆయనకు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద తదితరులకు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

కుమారస్వామి

సంగెం, నవంబర్ 15: గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన మొండ్రాయిలో జరిగింది. గ్రామానికి చెందిన కక్కెర్ల కుమారస్వామి(48) తన ఆటోలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పని చేస్తున్న ఉద్యోగులను వరంగల్ నుంచి టెక్స్‌టైల్ పార్కుకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో చింతలపల్లి సమీపంలో గుండెపోటు రావడంతో తోటి డ్రైవర్లకు విషయం చెప్పాడు. వారు వెంటనే దవాఖానకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

గిరిజనుల ఆరాధ్య దైవం బిర్సా ముండా

- ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి
- ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, నవంబర్ 15: గిరిజనుల ఆరాధ్య దైవం బిర్సా ముండా అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేటలోని సిటిజన్ క్లబ్‌లో ఆదివాసీల సమర యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ 1875 నవంబర్ 15న బిర్సా ముండా జన్మించారని తెలిపారు. చిన్న వయస్సులోనే ఆదివాసీ యోధుడిగా ఎదిగారన్నారు. గిరిజనుల భూమి, భూక్తి, విముక్తి కోసం ఉద్యమించారని గుర్తుచేశారు. బిర్సా ముండా ఆశయ సాధనకు గిరిజనులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్లను గీత కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలి

చెన్నారావుపేట: గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలని ఎంపీడీవో శ్రీవాణి అన్నారు. గిరిజన నాయకుడు బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా అమీనాబాద్, ఎల్లాయగూడెంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అలాగే, ఎల్లాయగూడెం, పాపయ్యపేట, బోజెర్వు గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామస్తులు కోరినట్లు ఆమె తెలిపారు. ఎంపీవో శ్రీధర్‌రాజు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: సొసైటీ చైర్మన్

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ సంపత్‌రావు

నెక్కొండ, నవంబర్ 15: రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, టీపీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నదాతలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, సొసైటీ వైస్ చైర్మన్ సంపత్, నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌యూజే(ఐ) జిల్లా నూతన కార్యవర్గం

ఎన్‌యూజే(ఐ) నూతన కమిటీ ప్రతినిధులు

ఖిలావరంగల్, నవంబర్ 15: శివనగర్‌లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (ఇండియా) జిల్లా నూతన కమిటీని జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఏ కుమారస్వామి, కోశాధికారిగా బత్తుల సత్యం, ఉపాధ్యక్షుడిగా లింగబత్తి కృష్ణ, కందికొండ గంగరాజు, నాగపూరి అవినాష్, కార్యవర్గ సభ్యులుగా వలిశెట్టి మురళి, గోనె కమలాకర్, సుంకరి కల్యాణ్, మంతెన సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శిగా రావుల నరేశ్ ఎన్నికయ్యారు.

అంధుల పాఠశాలలో అన్నదానం

పోచమ్మమైదాన్, నవంబర్ 15: వరంగల్‌లోని యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో శుక్రవారం అన్నదానం చేశారు. నల్లబెల్లి మండలం వీరయ్యపల్లికి చెందిన ఊరటి లక్ష్మి–బుచ్చిరెడ్డి కుమారుడు, ఫౌండేషన్ సభ్యుడు ఊరటి రవికుమార్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అంధుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ భోజన సదుపాయం కల్పించారు. రవికుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు, నేతాజీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జల్లి విద్యార్థి

చెన్నారావుపేట, నవంబర్ 15: మండలంలోని జల్లి జడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న జరుపుల లోకేశ్ ఈ నెల 13న వరంగల్‌లోని ఓసిటీలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటాడు. ఈ మేరకు ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మెదక్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సరళ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

పర్వతగిరి, నవంబర్ 15: మండలంలోని సోమారం శివారు గుంటూరుపల్లికి చెందిన చౌద లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రామానికి చేరుకొని లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

లక్ష్మీనారాయణకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గం

ఖానాపురం, నవంబర్ 15: ధర్మారావుపేట, మంగళవారిపేట, బుధరావుపేటలో మార్కండేయ పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మారావుపేటకు చెందిన లింగాబత్తుల యాకసాయన్న, ఉపాధ్యక్షుడిగా దేవులపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర